TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 348 | బుధవారం 1 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి( సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.

వార్త 2లో

# ఇరాన్ అణు కేంద్రక నగరంపై అమెరికా దాడులు..

ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడ ంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడి యోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదుల). ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది.

వార్త 2లో





## హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమ వారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

వార్త 2లో

## కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..

### ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు.



వార్త 2లో

## ఉక్రెయిన్‌ను సాయం కోరిన గల్ఫ్ దేశాలు! ఇరాన్‌కు చెక్ పెట్టే డీల్!



షాహిద్ డ్రోన్స్‌తో విరుచుకుపడుతున్న ఇరాన్ గల్ఫ్ దేశాలను, అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రత్యర్థులు ఊహించని స్థాయిలో నష్టం కలిగిస్తోంది. ఈ డ్రోన్‌లను అడ్డుకునేందుకు ఖరీదైన ఇంటర్‌సెప్టర్ మిసైల్స్ వాడుతూ అమెరికా, గల్ఫ్ దేశాలు ఆర్థికంగా భారీ స్థాయిలో నష్టపోతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు తాజాగా గల్ఫ్ దేశాలు ఉక్రెయిన్ సాయాన్ని అర్థించాయట.

వార్త 2లో



## బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్.. బెంగాల్ నుంచి పోటీ

వార్త 2లో

## ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చాం

రాష్ట్ర బడ్జెట్ డొల్ల కావున..ఆరు గ్యారెంటీల హామీ లేనందున పత్రాలు చింపామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కోటి మంది మహిళలకు నెలానెలా రూ. 2500 ఇస్తామన్నారని, ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని అన్నారు.



## ఆ నీళ్లను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇస్తున్నారా ? : నిరంజన్ రెడ్డి

హైదరాబాద్:

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్లక్ష్యానికి కారణం కాంగ్రెస్ పార్టీనే అని బిఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. కృష్ణానదిపై కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టకుండా కాంగ్రెస్ ఉసురుపోసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి గురుదక్షిణ కింద కృష్ణా జలాలు ఆంధ్రాకు తరలిస్తున్నాడని,



తాత్కాలిక కేటాయింపులకు కూడా కట్టుబడి ఎపి, రేవంత్ సర్కార్ ఉన్నారని విమర్శించారు. కృష్ణా నీళ్లను అడ్డగోలుగా ఎపి వాడుకుంటున్నా చోద్యం చేస్తుందని, నల్లొండ జిల్లాలో నోటికాడికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. తెలంగాణకు తక్కువ వాడుకుని ఆంధ్రాకు గురుదక్షిణ చెల్లిస్తారా? అని ప్రశ్నించారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి నీళ్లు, రైతాంగ సమస్యలపై మాట్లాడరని, పోలవరం బనకచర్లతో 114 టిఎంసిల నీటిని యధేచ్ఛగా తీసుకుపోతున్నారని ధ్వజమెత్తారు. ఎపిని నిలువరించకుండా, కెఆర్ఎంబికి లేఖ రాయకుండా..తమాషా చేసి ఎవరిని ఫూల్ చేయాలనుకుంటున్నారని నిరంజన్ రెడ్డి నిలదీశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

కరీంనగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి( సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమో దైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసు లు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాల యంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది. సమ్మక్క-సాలరమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా ఆందోళన చేశారు. దీంతో వారందరినీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు సీఐడీ అధికారులు. దాదాపు 20 మందికి నోటీసులు అందజేశారు. సీఐడీ నోటీసులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే సీఐడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నారు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు.

# హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమ వారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీం4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. నిన్న(సోమవారం) జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయ లలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయి తీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయల లితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చా లని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్.. బెంగాల్ నుంచి పోటీ

న్యూఢిల్లీ: టెన్నిస్ దిగ్గజ క్రీడాకారుడు, 18 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత లియాండర్ పేస్ భారతీయ జనతా పార్టీ లో మంగళవారంనాడు చేరారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, సుకాంత మజుందార్ సమక్షంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో లియాండర్ పేస్ పోటీ చేసే అవకాశం ఉంది. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి. పార్టీలో చేరే అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు ఈ సందర్భంగా లియాండర్ పేస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది టికెట్ వ్యవహారం కాదని, ఇదో బాధ్యతని చెప్పారు. 'ఖేలో ఇండియా'తో దేశానికి, యువతకు సేవచేసే అవకాశం తనకు వచ్చిందన్నారు. యువతకు ప్రధానమంత్రి ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని అదే అకింతభావంతో యువతపై తాను దృష్టి సారిస్తానని చెప్పారు. లియాండర్ పేస్‌కు కోల్‌కతా వంటి అర్బన్ ప్రాంతాల్లో మంచి గుర్తింపు ఉండటంతో ఆయనను పశ్చిమబెంగాల్ ఎన్నికల బరిలో దింపాలని బీజేపీ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. పేస్‌కు ఉన్న క్లీన్ ఇమేజ్‌తో ఎగువ మధ్య తరగతి ఓటర్లు, పట్టణ ప్రాంత నియోజకవర్గాలు, క్రీడాభిమానులను మరింతగా ఆకర్షించవచ్చని బీజేపీ భావిస్తోంది. దేశంలోని ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుల్లో ఒకరైన లియండర్ పేస్.. టెన్నిస్ డబుల్స్‌లో ప్రపంచ ఖ్యాతి పొందారు. ఒలింపిక్ మెడల్ విజేత మాత్రమే కాకుండా ఏడు ఒలింపిక్స్ గేమ్స్ ఆడిన క్రెడిట్ ఆయనదే. 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకుని టెన్నిస్‌లో ఒలింపిక్ మెడల్ గెలుచుకున్న తొలి ఆసియన్‌గా గుర్తింపు పొందారు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్లలో అనేక విజయాలను ఆయన సొంతం చేసుకున్నారు. ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్స్‌లో మూడుసార్ల చొప్పున, ఆస్ట్రేలియా, వింబుల్డన్ టైటిల్స్‌ను ఒక్కోసారి గెలుచుకోవడమే కాకుండా మెన్స్ డబుల్స్‌లో పలు టైటిల్స్ గెలుచుకున్నారు. 10 మిక్సడ్ డబుల్స్ గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలుచుకుని టెన్నిస్ చరిత్రలోనే అత్యంత సక్సెస్‌ఫుల్ డబుల్ ప్లేయర్స్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇండియాలోని ప్రముఖ టెన్నిస్ ప్లేయర్లలో ఒకరైన మహేశ్ భూపతి భాగస్వామ్యంతో అనేక విజయాలు సాధించారు పేస్. ప్రస్తుతం.. బెంగాల్ టెన్నిస్ అసోయేషన్ అధ్యక్షుడిగా లియాండర్ పేస్ ఉన్నారు.

# ఇరాన్ అణు కేంద్రక నగరంపై అమెరికా దాడులు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



ఇరాన్ అణు కేంద్రక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా భీకర దాడులు చేసింది. ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై బంకర్ బస్టర్లతో విరుచుకుపడింది. రెండు వేల పౌండ్ల బంకర్ బస్టర్లతో దాడులు చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగాయి. ఈ దాడికి సంబంధించిన వీడియోను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్‌లో పంచుకున్నారు. అయితే దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదుల). ఇస్ఫహాన్‌లో ఇరాన్ ఆయుధ నిల్వలు ఉన్న ఓ డిపోపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేసినట్టు 'వాల్‌స్ట్రీట్ జర్నల్' వెల్లడించింది. ఇస్ఫహాన్‌పై వరుస దాడులు జరగడంతో ఆ ప్రాంతంలో భారీగా మంటలు చెలరేగుతున్నట్టు పేర్కొంది. అయితే ఈ దాడులపై ఇరాన్ ఇప్పటివరకు స్పందించలేదు. కాగా, ఇస్ఫహా న్‌లోని ఓ భూగర్భ కేంద్రంలో సుమారు 540 కిలోల యురేనియం నిల్వలను ఇరాన్ దాచినట్టు వార్తలు వస్తున్నాయి. ఆ యురేనియం నిల్వల లక్ష్యంగానే తాజా దాడులు జరిగినట్టు సమాచారం. కాగా, తమతో ఒప్పందానికి రాకపోతే ఇరాన్‌పై భారీగా దాడులు చేస్తామని ఇప్పటికే ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. మరోవైపు అమెరికాతో ఒప్పందానికి అంగీకరించేది లేదని ఇరాన్‌కు చెందిన పలువురు కీలక నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా దాడులకు దిగినట్టు తెలుస్తోంది.

# ఉక్రెయిన్‌ను సాయం కోరిన గల్ఫ్ దేశాలు! ఇరాన్‌కు చెక్ పెట్టే డీల్!

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

షాహిద్ డ్రోన్స్‌తో విరుచుకుపడుతున్న ఇరాన్ గల్ఫ్ దేశాలను, అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రత్యర్థులు ఊహించని స్థాయిలో నష్టం కలిగిస్తోంది. ఈ డ్రోన్‌లను అడ్డుకునేందుకు ఖరీదైన ఇంటర్‌సెప్టర్ మిసైల్స్ వాడుతూ అమెరికా, గల్ఫ్ దేశాలు ఆర్థికంగా భారీ స్థాయిలో నష్టపోతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు తాజాగా గల్ఫ్ దేశాలు ఉక్రెయిన్ సాయాన్ని అర్థించాయట. షాహిద్ డ్రోన్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేయగలిగిన స్టింగ్ ఇంటర్‌సెప్టర్‌ల కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో గతవారం ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఒక్కో షాహిద్ డ్రోన్ ఉత్పత్తికి గరిష్ఠంగా 30 వేల డాలర్లు (రూ.28 లక్షలు) మాత్రమే ఖర్చు అవుతాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో, ఇరాన్ నెల రోజుల వ్యవధిలోనే వేల కొద్దీ షాహిద్ డ్రోన్స్‌ను, ఇతర మిసైల్స్‌ను రంగంలోకి దించింది. వీటిని అడ్డుకునేందుకు అమెరికా, గల్ఫ్ దేశాలు ఖరీదైన పాట్రియట్ మిసైల్స్, థాడ్ గగనతల రక్షణ వ్యవస్థలను రంగంలోకి దించాయి. భారీ సంఖ్యలో షాహిద్ డ్రోన్స్ వచ్చిపడుతుండటంతో ఈ వ్యవస్థలు వాటన్నిటినీ అడ్డుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మిసైల్ నిల్వలు వేగంగా తరిగిపోతున్నాయి. ఉత్పత్తి భారంగా మారింది. వాస్తవానికి రష్యాతో యుద్ధం తొలి నాళ్లల్లో ఉక్రెయిన్ కూడా దాదాపు ఇదే పరిస్థితిని ఎదుర్కొందని పరిశీలకులు చెబుతున్నారు. అప్పట్లో ఇరాన్ సరఫరా చేసిన షాహిద్ డ్రోన్స్‌తో ఉక్రెయిన్ దళాలపై రష్యా కూడా ఇదే రీతిన విరుచుకుపడింది. ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాలు, అమెరికా నుంచి అత్యాధునిక ఆయుధాలు కూడా ఆశించిన మేర అప్పట్లో అందలేదు. ఈ క్రమంలో ఉక్రెయిన్ స్వయంగా రంగంలోకి దిగి షాహిద్ డ్రోన్స్‌ను సమర్థవంతంగా అడ్డుకునే స్టింగ్, బుల్లెట్ ఇంటర్‌సెప్టర్‌లను రూపొందించిందట. షాహిద్ కంటే తక్కువ ధరకు, మరింత వేగంగా ఉత్పత్తి చేసేలా వీటిని డిజైన్ చేసింది. షాహిద్ డ్రోన్స్‌ను కూల్చడంలో ఇవి



విజయం సాధించినట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఫలితంగా 2025 నుంచి ఉక్రెయిన్ రష్యాకు కొంత మేర బ్రేకులు వేయగలిగింది. రష్యా వేల కొద్దీ సంఖ్యలో ప్రయోగించిన షాహిద్ డ్రోన్స్‌ను విజయవంతంగా కూల్చివేసింది. ఉక్రెయిన్ రూపొందించిన స్టింగ్ ఇంటర్‌సెప్టర్ గంటకు గరిష్ఠంగా 340 కిలోమీటర్ల వేగంతో 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తూ లక్ష్యాన్ని ఛేదించగలదు. థర్మల్ ఇమేజింగ్ కెమెరాల సాయంతో ఇది టార్గెట్‌ను గుర్తించి ధ్వంసం చేస్తుంది. ఇక బులెట్ ఇంటర్‌సెప్టర్ ఏఐ సాయంతో లక్ష్యాన్ని గుర్తించి ధ్వంసం చేయగలదని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు పీ1- సన్, ఆక్టోపస్ 100, ఓడిన్ విన్‌హిట్ వంటి ఇంటర్‌సెప్టర్‌లను కూడా ఉక్రెయిన్ సిద్ధం చేసుకుందట. ఈ నేపథ్యంలో స్టింగ్ ఇంటర్‌సెప్టర్‌లను తమకూ సరఫరా చేయాలని ఖతర్, యూఏఈ, సౌదీ అరేబియాలు ఒప్పందం కుదుర్చుకున్నాయట. ఇందుకు ప్రతీగా రష్యాను అడ్డుకునే అత్యాధుని మిసైల్ వ్యవస్థలను ఉక్రెయిన్ కోరిందట. వాస్తవానికి ఈ స్థితి వస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇజ్రాయెల్, అమెరికాల కంటే ముందే గుర్తించారు. యుద్ధం మొదలు కాగానే హెచ్చరికలు కూడా చేశారు. 'షాహిద్ డ్రోన్స్‌ను తాము కొన్నేళ్లుగా విజయవంతంగా అడ్డుకుంటున్నాము. ఈ తరహా అనుభవం ప్రపంచంలో మాకు తప్ప మరెవరికీ లేదు. ఈ విషయాన్ని ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నాయి. మా సాయం కావాలంటే వెంటనే చేస్తాం' అని ఇరాన్ యుద్ధం మొదట్లోనే జెలెన్‌స్కీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అయితే, చిట్టచివరి ప్రత్యామ్నాయంగా మాత్రమే జెలెన్‌స్కీ సాయాన్నికోరతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. కానీ జెలెన్‌స్కీ ఊహించినట్టుగా నెల రోజుల వ్యవధిలోనే పరిస్థితులు తారుమారు అయ్యాయని పరిశీలకులు కామెంట్ చేస్తున్నారు

# ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చాం : హరీష్ రావు

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర బడ్జెట్ డొల్ల కావున..ఆరు గ్యారెంటీల హామీ లేనందున పత్రాలు చింపామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కోటి మంది మహిళలకు నెలానెలా రూ. 2500 ఇస్తామన్నారని, ప్రభుత్వ మోసాన్ని తెలిపేందుకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపామని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకగా బిఆర్ఎస్ వ్యవహరిస్తోందని తెలియజేశారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని వెనక్కి తగ్గారని, నీటిపారుదలశాఖ పద్దుపై చర్చ సమయంలో బిఆర్ఎస్ నేతలను సస్పెండ్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్లు, ఉద్యోగాలపై నిలదీశామని, కాంగ్రెస్ వచ్చాక 16 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సభలో ప్రభుత్వమే చెప్పిందని అన్నారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు సిఎం రేవంత్ రెడ్డి చెప్పేవి కాకి లెక్కలు అని మండిపడ్డారు. చేశారు. శాసనసభలో సిఎం పహల్వాన్ భాష మాట్లాడారని, కత్తుల కోలాటంతో తలలు తీస్తామంటే ఎథిక్స్ కమిటీకి సిఫార్స్ చేయలేదని అన్నారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై తమ పోరాటం కొనసాగుతుందని హరీష్ రావు పేర్కొన్నారు.



# ఆలయంలో తొక్కిసలాటపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..రూ.2 లక్షల చొప్పున సాయం

నలంద (బీహార్):

బీహార్‌లోని నలంద జిల్లాలో విషాద సంఘటన చోటుచేసుకుంది. శీతల మాతను దర్శించుకునేందుకు ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటన దీప్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మఘ్రా గ్రామంలో జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే



దీప్‌నగర్ స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులందరూ మహిళలేనని.. స్థానికుల సహాయంతో, గాయపడిన వారిని వెంటనే చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నలంద జిల్లాలో జరిగిన దుర్ఘటన అత్యంత బాధాకరం. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. "మృతుల కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుండి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్-గ్రేషియాను ప్రధాని మోడీ ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున అందించనున్నారు.

అన్వేషనేత్రం

# రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న విషాదకరమైన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు నేడు పరామర్శించారు.నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల విషయం తెలిసిన వెంటనే ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పోస్టుమార్టం కోసం ఉంచిన ు నివాళులు అర్పిస్తూ..., వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ కఠిన సమయంలో తాము ఒంటరిగా లేరని వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం వారి వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్లు, పోలీసు అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే గారు ప్రమాదాలకు గల కారణాలను సమగ్రంగా పరిశీలించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సు

### ఆర్గానిక్ వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్






**నల్గొండ,అన్వేషనేత్రం మార్చి 31:**

నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు.మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.వానకాలం సీజన్లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు.రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు.అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



29వ డివిజన్ బషీర్ బాగ్ కు చందిన ముస్తఫా గారి కుమార్తె వివాహం లో పాల్గోని శుభకాంక్షలు తెలియచేసిన మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ గారు మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఇంతియాజ్ హుస్సేన్ గారు ు సలీమ్ భాయ్ ఫహీమ్ అజ్జు పాల్గొన్నారు

# గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు

తుంగతుర్తి నియోజకవర్గంలో ఈరోజు (2026-03-31) సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండుగ సందర్భంగా ముఖ్య అతిదులుగా తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు విచ్చేసారు. ఈ



పండుగ జాతీయ సంస్కృతికి, సామాజిక సౌహార్ధానికి సంబంధించి ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సందర్భంగా, వారు గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు మరియు దేవిని ఆరాధించడం ద్వారా అందరి జీవితాల్లో శాంతి, సఖ్యత ఉండాలని ఆకాంక్షించారు. దుర్గమ్మ పండుగ ఎలా జరుపుకోవాలో, దాని ప్రాధాన్యత మరియు జనసామాన్యానికి ఇచ్చే సందేశంపై వారు ప్రసంగించారు. గ్రామస్తులు మరియు స్థానిక ప్రజలు ఈ వేడుకలో పాల్గొని ఆనందంగా వేడుక జరిపారు.

# దేవరకద్ర నియోజకవర్గం : భూత్పూర్ మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి గారు.



ఈ సందర్భంగా డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, ట్రాఫిక్, పారిశుద్ధ్య నిర్వహణ పనులు, సీసీ రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల తరువాత ఈ మొదటి జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. ప్రజల ఆశీర్వాదం, దీవెనలతో గెలిచినా మీరు మంచి పనులు, ప్రజలకు సేవ చెస్తే.. మీ పేరు చిరస్థాయిలో నిలిచిపోతుంది. నిబద్ధత, క్రమశిక్షణ తో పని చేయాలి. భవిష్యత్తు తరానికి ఆదర్శంగా నిలువాలి. ఎన్నికల సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజల ఇబ్బందులు తీర్చడానికి నిరంతరం కృషి చేయండి, నా వంతు పూర్తి సహకారం అందజేస్తా, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి.భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి ఇటీవలే 15 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నాం.వేసవిని దృష్టిలో ఉంచుకుని, నీటి సమస్యలు తలెత్తకుండా, అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.నీటి తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది, దాని కోసం ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.భూత్పూర్ మున్సిపాలిటీని మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం.

# చిన్నారుల ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ బాధ్యత




తొలి ముద్ద'తో అంగన్వాడీ చిన్నారులకు పౌష్టిక అల్పాహారం
పథకాన్ని ప్రారంభించిన సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు
గర్భం నుంచే తల్లి-బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
అంగన్వాడీలకు సాంకేతిక సాయం, మౌలిక వసతుల బలోపేతం
జి.మధుసూదన్ రెడ్డి గారు - దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే




# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించిన-ఎమ్మెల్యే మందుల సామేలు

### విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే

**అన్వేషనేత్రం,ప్రతినిధి మార్చి 31:**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గాన్ని విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తెలిపారు.ఆన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో చేపట్టిన యంగ్





ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు.. వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.తుంగతుర్తి నియోజకవర్గంలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోనే తుంగతుర్తి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి తీర్చిదిద్దుతామన్నారు.విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు.రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం



జాతీయ స్వాతంత్ర్య పోరాట కాలంలోనూ, ఆ తరువాత ఎమర్జెన్సీలోనూ, ఆ మాటకొస్తే దేశానికి ముప్పు వచ్చిన ప్రతి సందర్భంలోనూ కీలకమైన ప్రజా ఉద్యమాలకు వేదికైన ప్రాంతం బీహార్! దేశానికి కష్టకాలంలో ఐక్యంగా అండగా నిలబడటంతో పాటు పలు మార్లు దేశానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని బీహార్ ప్రజలు ప్రదర్శించారు. ఆ బీహార్‌లోనే ప్రస్తుతం ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం సాగుతోంది. ఇండియా బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'కు ప్రజల నుండి లభించిన విశేషమైన మద్దతే దీనికి నిదర్శనం. 25 జిల్లాల్లో 1300 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్రలో ఇండియా బ్లాక్ పార్టీలు, బీహార్‌లో ఉన్న అనేక ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడంతో పాటు, అన్ని విధాలా సహకరించాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రజలు ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ముగింపు సభలో రెండు లక్షలకుపైగా ప్రజలు పాల్గొన్నారని అంచనా! అనేక చారిత్రాత్మక సంఘటనలకు వేదికైన గాంధీ మైదాన్‌లో ఈ సభ జరిగింది. సభకు హాజరైన వారు తమ ఓటు హక్కును హరిస్తున్న మోడీ ప్రభుత్వంపై ఆగ్రహంతో చేసిన నినాదాలు బీహార్ అంతా మారుమోగాయి. 'ఓటు హక్కు మా స్వంతం. దాన్ని దోచుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం' అన్న గట్టి హెచ్చరికను ఈ సభ ద్వారా సాధారణ ప్రజానీకం కేంద్ర ప్రభుత్వానికి చేసింది. ఇప్పటి వరకు బిజెపి-జెడియు ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతను చూసీ చూడనట్టు ఊరుకున్న కొన్ని మీడియా సంస్థలు కూడా 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు తర్వాత తమ వైఖరిని మార్చుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా ముగింపు సభ తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణులు ఇదే మాదిరి కొనసాగితే వాటి పునాదులు కదులుతాయన్న సంకేతాలు మీడియా విశ్లేషణల్లో వెలువడుతుండటం గమనార్హం.

నిజానికి, బీహార్‌లో అధికార భాగస్వామిగా కొనసాగడానికి బిజెపి ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. అనైతిక మార్గాలను అనుసరించింది. తీవ్ర హిందుత్వ విధానాలతో ప్రజలను నిట్టనిలువునా చీల్చడానికి ప్రయత్నించింది. పహల్గాం ఉగ్రదాడిని కూడా ఎన్నికల రాజకీయాలకు ప్రధాని మోడీ వాడుకున్న తీరు ప్రస్తుతం బీహార్‌లో చర్చనీయాంశమైంది. ఇంత చేసినా అధికారంలో ఎక్కువ కాలం కొనసాగలేమన్న భావనతోనే ఓట్ల కుంభకోణానికి బిజెపి తెర తీసిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని, మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళలు వీరందరికీ ఓటు హక్కు నిరాకరించడం. అధికార కూటమి అనుచరులు ఇష్టానుసారంగా ఓటు వేసేలా అనుమతిస్తూ తీసుకున్న పలు చర్యలు ఒక దాని తరువాత ఒకటిగా వెలుగులోకి వస్తున్నాయి. వెలుగులోకి వస్తున్న అంశాలకు తగిన విధంగా స్పందించి, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి నేతల భాషలోనే ప్రతిపక్షాలపై దాడి చేయడం చర్చనీయమవుతోంది. బీహార్ నమూనాలోనే ఇతర రాష్ట్రాలలో కూడా ఓటర్ల జాబితా సవరణకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టడంతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్న అభిప్రాయం రోజురోజుకు బలపడుతోంది. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ బద్ధమైన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా కదలాలన్న ప్రతిపక్ష విజ్ఞప్తికి ప్రజల నుండి సానుకూల స్పందన లభిస్తోంది. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభ జరిగిన తీరే దీనికి నిదర్శనం. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు తేజస్వి యాదవ్‌ల ఆధ్వర్యంలో సాగిన యాత్రకు వామపక్షాలు గట్టి మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీల రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో భాగస్వాములయ్యారు. ముగింపు సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబి హాజరయ్యారు. స్వతంత్ర భారత దేశంలో ఎన్నికల సంఘం యొక్క విశ్వసనీయత ఇంతగా గతంలో ఎప్పుడూ ప్రశ్నార్థకం కాలేదు. బిజెపి ఆదేశాలను అమలు చేసే ఆయుధంగా ఎన్నికల సంఘం మారిపోవడాన్ని దేశ ప్రజానీకం ఎన్నటికీ అంగీకరించరు. ఓటు దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఆందోళనలకు బీహార్‌లో జరిగిన యాత్ర కేవలం ఆరంభం మాత్రమే!

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ా% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు.






# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



అన్వేషనేత్రం




## వృద్ధుల గౌరవానికి చట్టబద్ధమైన రక్షణ

తల్లిదండ్రుల ఆరోగ్యం, నివాసం, భద్రతపై ఉద్యోగులకు చట్టబద్ధమైన బాధ్యత
నిర్లక్ష్యం చేస్తే ఫిర్యాదు చేసే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
బాధ్యత తప్పిన వారిపై కఠిన చర్యలు
వృద్ధులు గౌరవంగా జీవించేలా ప్రభుత్వ కీలక నిర్ణయం

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**నల్గొండ,అన్వేషనేత్రం మార్చి 31:**





ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు.గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని చెప్పారు. గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలని తెలిపారు. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు.గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడాలని, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని గ్రామ సభలకు పిలవాలని, ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## నాగారం, తిరుమలగిరి మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సభ వాల్ ఆవిష్కరణ..

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఇబ్రం శేఖర్ అన్నగారు ఆదేశానుసారం బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సంబంధించిన వాల్ పోస్టర్లు ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఆధునిక భారతదేశ పితామహుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన సమస్త జీవితాన్ని త్యాగం చేసి బహుజన సమాజం కోసం తన భార్య పిల్లలు కళ్ళముందే చనిపోతున్న లెక్కచేయకుండా భారతదేశం ఉన్న ప్రజలందరి కోసం నిత్యం పోరాటం చేయడం జరిగింది. జంతువుల కన్నా హీనంగా చూడబడిన బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ద్వారా సమస్త హక్కును పొందుపరచడం జరిగింది. భారతదేశంలో స్త్రీల కోసం వాళ్ళ అభ్యున్నతి కోసం ఉన్నతమైన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగింది. భారతదేశంలో ప్రజలందరికీ ఓటు హక్కు ఇవ్వడం కోసం రౌండ్ టేబుల్ సమావేశంలో పోరాడి సమస్త హక్కులను పొందుపరచడం జరిగింది. అలాంటి మహనీయుని ఆశయాలతో పుట్టిందే బహుజన సమాజ్ పార్టీ భారత రాజ్యాంగమే మేనిఫెస్టోగా కూడుగూడు నీడలేని ఎన్నడు గ్రామపంచాయతీ మెట్లు ఎక్కని జాతులను ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా చేసిన ఘనత బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం గారు గారికి ఉందని తెలియజేశారు. మహనీయుల నిజమైన వారసురాలుగా జాతీయ అధ్యక్షులు ఉక్కు మహిళ అక్క మాయావతి గారి నాయకత్వంలో భారతదేశంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీల తరఫున ఇప్పటికి మన కోసం పోరాటం చేస్తుంది. భారతదేశంలోని ప్రజలందరి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం అధికారం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ మనకోసం నిలబడిన మన నాయకురాలు నాయకత్వంలో





నడవాల్సిన ఆవశ్యకత ఎంత ఉందని తెలియజేస్తున్నాను.ఏప్రిల్ 14 జరిగే భారీ బహిరంగ సభకు విద్యావంతులు మేధావులు రాజకీయవేతలు కుల సంఘాల నాయకులు ప్రజలు అందరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కొత్తగట్టు మల్లన్న గారు, జిల్లా ఈసీ నెంబర్ ఈదుల యాదగిరి గారు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి యాదగిరి గారు, అడ్వకేట్ మధుగారు, మద్దిరాల మండల అధ్యక్షులు ఉపేందర్ గారు, నూతనకల్ మండల అధ్యక్షులు కందుకూరి నరేంద్ర గారు, రజక సంఘం మండల అధ్యక్షులు సోమన్న గారు అడ్డ గూడూరు మండల అధ్యక్షులు వంశీ గారు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులు విడుదల చేయాలి: నరేందర్ మహారాజ

### జిల్లాకలెక్టర్‌కు లబ్ధిదారుల వినతి

**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 31:**



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన దళిత బంధు నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాలెంల నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ లబ్దిదారులు కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది దళితులకు రెండో విడతలో రూ.3 లక్షలు జమ చేసినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా మిగతా నిధులు నిలిచిపోయాయని తెలిపారు. రెండున్నరేళ్లుగా పలుమార్లు కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులను కలిసినా స్పందన లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ నమోదుతో దళిత బంధు లబ్ధిదారులుగా చూపుతూ ఇతర సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ తుంగతుర్తి నియోజకవర్గాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. పేదరికంలో జీవిస్తున్న తమకు తక్షణమే గ్రౌండింగ్ పూర్తి చేసి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బందు లబ్ధిదారులు అందరూ పాల్గొన్నారు...

## విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి ఉపాధ్యాయులు - ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు

38 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించి నేడు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న శ్రీమతి రెబెకా సదానందం గారిని గౌరవప్రదంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ --- అట్టడుగు వర్గాల నుండి విద్యను ఆయుధంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో




ప్రవేశించిన శ్రీమతి రెబెకా సదానందం గారు మూడు దశాబ్దాలకు పైగా కాలం పాటు అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంత బాలికలకు విద్యా ప్రాధాన్యతను చాటి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన అభినందించారు.ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, ఉపాధ్యాయుల పాత్రను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.అనంతరం శ్రీమతి రెబెకా సదానందం గారికి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానం చేసి, విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా, సుఖ శాంతియుతంగా కొనసాగాలని ఆయన కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, ఎంఇఓ మాత్రు నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.












# ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన వంగాల అవినాష్...



అన్వేషనేత్రం ప్రతినిధి

ఇటీవల ప్రభుత్వ విప్‌గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ వంగాల అవినాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. వేముల వీరేశంకు ప్రభుత్వ విప్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన అవినాష్, ఈ నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి సాధారణ ప్రజలకు, స్థానిక నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి వంగాల అవినాష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నూతన కరెంటు పోల్స్ యుద్ధప్రాతిపదికన ఏర్పాటు



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో 8 వ వార్డు యందు లో వాల్టెజ్ పవర్ సమస్య ఉందని గ్రహించి స్థానిక మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గారి చొరవతో నకిరేకల్ శాసన సభ్యులు గౌ,లు శ్రీ వేముల వీరేశం గారు ఆదేశాలమేరకు తక్షణమే స్పందించి నూతన కరెంటు పోల్స్ యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, 11 వ వార్డ్ సభ్యులు గంజి భాస్కర్ ,తాటి భిక్షపతి , గంజి నర్సింహ , బొల్ల రామ్ నారాయణ , కర్రే రమేష్ , రుద్ర వెంకటేష్ , గోధుమల సోమప్ప , తాటి ఉపేందర్, మహేందర్,ప్రదీప్ , రాజు , ఐటిపాముల శివ గణేష్ , దేవరకొండ ఉపేందర్ చారి గార్లు పాల్గొని తిమ్మాపురం మహేందర్ రెడ్డి గారికి మరియు వేముల వీరేశం గారికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మంత్రి పొంగులేటి పై తప్పుడు ప్రచారం చేసిన బిఆర్ఎస్ మంత్రులు వెంటనే క్షమాపణ చెప్పాలి... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అన్వేషనేత్రం,ప్రతినిధి మార్చి 31:



10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో భూమి,ఇసుక,బొగ్గు సరఫరా చేసి వందల కోట్లు దోచుకున్నారని అలాంటి దోపిడీ బి ర్ స్ నేతలు నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అసెంబ్లీలో తప్పుడు ప్రచారం బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుచేటు అని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.తెలంగాణ కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హరీశ్‌రావు ఆరోపణలు నిరాధారమని, సభలో తప్పులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సభలో లేని వ్యక్తిపై ఆరోపణలు చేయడం అనైతికమని, హరీశ్‌రావు క్షమాపణ చెప్పకుంటే చర్యలు తప్పవని...ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం హెచ్చరించారు.

# ఉద్యమకారులకు మనం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?


శాసన మండలిలో సొంత ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్సీ విజయ శాంతి
ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం, నెలకు అమరవీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాంఅధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయింది.. ఉద్యమకారులకు ఇంకా ఒక్క హామీ నెరవేర్చలేదుమాకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఉద్యమకారులు అడుగుతున్నారుజూన్ 2న తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని హామీ ఇచ్చాం అది ఇంకా ఇవ్వలేదు
ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే నెరవేర్చాలి
కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి
















# అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని చెప్పారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆలోచనల మేరకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటివరకు మహిళలు సుమారు ?10,000 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని చెప్పారు.ఆర్టీసీకి నిధులు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా మహిళలు ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఈ పథకాన్ని విమర్శించే వారిపై మహిళలు నిలబడాలని పిలుపునిచ్చారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఆర్థిక ఉపశమనం కలిగిందని, ఆత్మగౌరవం పెరిగిందని




అన్నారు.చిన్న ఉద్యోగాలు, ఉపాధి పనులు చేసుకునే మహిళలకు ఈ పథకం వరంగా మారిందని తెలిపారు.బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలతో మహిళలు సుమారు 4.7 లక్షల సూక్ష్మ పరిశ్రమలు ప్రారంభించినట్లు వెల్లడించారు.మహిళా సంఘాల రుణాలపై ?1390 కోట్ల వడ్డీ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఇప్పటివరకు దాదాపు 300 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగినట్లు తెలిపారు.మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




# రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు..







అన్వేషనేత్రం ప్రతినిధి

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.48,05,568 విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వారు పేర్కొన్నారు..పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని, సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో కూడా ఈ పథకాలు సహాయపడుతున్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు..చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..







## రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు..

అన్వేషనేత్రం ప్రతినిధి

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రైతుల కష్టం తగ్గించేందుకు మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్ర పరికరాల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.అలాగే రైతులు కొత్త సాంకేతిక పద్ధతులను అవలంబించి దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమకు అందించిన యంత్ర పరికరాలు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

# ఎస్సీ హోదా రద్దు చేయడం కాదు, కుల వ్యవస్థను రద్దు చేయండి.

ఎస్సీల మత స్వేచ్ఛను హరించే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షతకు ప్రతిరూపం.కుల వివక్షతను రూపుమాపడం చేతకానప్పుడు కుల వ్యవస్థను రద్దు చేయండి.ఓసి,బిసి క్రైస్తవులకు లేని నిబంధనలు ఎస్సీలకు మాత్రమే ఎందుకు ? క్రైస్తవాన్ని ప్రచారం చేసే మత ప్రచారకులంతా అగ్రకులాలే. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 మరియు 25 కు పూర్తి విరుద్ధం. హిందూ దేవాలయాలలోకి రావద్దు,ఇంకో మతంలోకి వెళ్ళద్దు అని దళితులకు ఆంక్షలు పెట్టడం దుర్మార్గం.ఏమి తినాలో, ఎలా ఉండాలో ,ఎక్కడికి వెళ్ళాలో, ఏ విశ్వాసాలు పాటించాలో మీరే నిర్ణయిస్తారా ? దళితులు గొర్రెలు అనుకుంటున్నారా ? ఇకపై గాంధీ మరియు గాంధీ అనుచరుల కుట్రల వల్ల దళిత క్రైస్తవులు హక్కులు కోల్పోయారు. గాంధీ కుట్రల వల్ల దళితులు కమ్యూనల్ అవార్డును మరియు మత స్వేచ్ఛ హక్కులను కోల్పోయారు. రాజ్యాంగ సమయంలో క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించింది అగ్రకులాలే.అందువల్లనే దళిత క్రైస్తవుల హక్కులపై వాళ్ళు మాట్లాడ లేదు. క్రైస్తవంలోకి వెళితే బ్రాహ్మణుల , రెడ్డిల , కమ్మల, వెలమ కులస్తుల సామాజిక హోదా మారనప్పుడు దళితుల ఎస్సీ హోదా ఎందుకు మారుతుంది.? క్రైస్తవంలోకి మారిన అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి మారిన దళితులు ఎస్సీ రిజర్వేషన్లు ఎందుకు పొందకూడదు? క్రైస్తవంలోకి వెళ్ళినంత మాత్రాన దళితుల సామాజిక స్థితిగతులు మారవని డా . అంబేద్కర్ 1937లోనే స్పష్టం చేశారు.దళిత క్రైస్తవులు ఆత్మగౌరవానికి ,సామాజిక హక్కులకు దూరం అయ్యారని అంబేద్కర్ ఆవేదన చెందాడు.కుల వ్యవస్థ అన్ని మతాలను ప్రభావితం చేస్తుంది. కుల వ్యవస్థ వల్ల దళితులు పశువుల కన్నా హీనంగా చూడబడ్డారు. కుల వ్యవస్థ వల్లనే హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించలేకపోయింది. క్రైస్తవం , ఇస్లాం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతుంటే హిందూ మతం ఎందుకు ప్రభావం చుపెట్టలేకపోతుందో ఆలోచించి లోపాలు సరి చేసుకోవాలి.అఖండ భారత్ నుండి ప్రస్తుత భారత్ మిగిలింది, కుల వ్యవస్థ ఇలాగే కొనసాగితే ప్రస్తుత భారత్ అందుకే కుల వ్యవస్థను రద్దు చేయాలి. హిందూ దేవాలయాలు అందరివి అయినప్పుడు బ్రాహ్మణులు మాత్రమే పూజారులుగా ఎందుకు ఉండాలి.? హిందూ దేవాలయాలలో పూజలు బ్రాహ్మణులు మాత్రమే చేయాలని రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వర స్వామి చెప్పారా ?అయోధ్య మొదలుకొని అన్ని దేవాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను పూజారులుగా నియమించాలి . రాముడికి , శ్రీ కృష్ణుడికి తోడుగా యుద్ధంలో నిలిచింది దళితులు, గిరిజనులు మరియు బీసీలే కానీ బ్రాహ్మణులు కాదు.అందువల్ల ఎస్సీ, ఎస్టీ , బీసీలె దేవాలయాల్లో పూజారులుగా ఉండాలి.1956 లో సిక్కు దళిత క్రైస్తవులకు , 1990 లో బౌద్ధ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించినట్లుగానే దేశ వ్యాప్తంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలి.దళిత క్రైస్తవులు అంబేద్కర్ , నెల్సన్ మండేలా, మార్టిన్ లూతర్ కింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలి. ప్రార్థనలు మాత్రమే కాదు పోరాటం కూడా దళిత క్రైస్తవులు చేయాలి. దళిత క్రైస్తవులు పోరాటం చేస్తే వీ్రాూ వారికి అండగా ఉంటుంది .

సామాజిక ఉద్యమ నమస్కారాలతో...
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి –( వీ్రాూ)
డా.గోవిందు నరేష్ మాదిగ
వీ్రాూ రాష్ట్ర అధ్యక్షులు.







## కొడకండ్ల మండలం మైదం చైర్మన్ తండా గ్రామంలో నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు

అన్వేషనేత్రం ప్రతినిధి

కొడకండ్ల మండలం మైదం చైర్మన్ తండా గ్రామంలో నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సొంత ఇంటిలో





సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఇల్లు అనేది కుటుంబానికి ఆత్మస్థైర్యం ఇచ్చే కేంద్రంగా ఉంటుందని, కొత్త ఇంటి ద్వారా కుటుంబానికి మరింత ఆనందం కలగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళలు, యువత మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మరోసారి దయా హృదయం చాటుకున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..


చిన్నకొండూర్ గ్రామానికి చెందిన బొంగు అంజన్ కుమార్ తండ్రి నర్సింహ గారికి గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా బాధ పడుతున్నాడు..ఈ విషయం స్థానిక చిన్నకొండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి విషయాన్ని మునుగోడు శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి గారి కి తెలియ చేశారు.దేవుడి రూపంలో ఉన్న మా స్థానిక శాసన సభ్యులు పేదల పెన్నిది కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు వెంటనే స్పందించి,ఇంకా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి కి పంపించి డాక్టర్ తో మాట్లాడి ఆపరేషన్ అవసరం పడుతుంది అని చెప్పారు..వెంటనే ఆపరేషన్ కు 2.50.000/- (రెండు లక్ష ల యాభైవెల రూపాయలు) పెట్టి ఆపరేషన్ చేయించారు..ఆపరేషన్ విజయవంతం చేసి మాలాంటి ఎన్నో పేద ప్రజల నిండు ప్రాణాలు కాపడినదుకు..



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ లక్ష్మి మేడం దంపతుల గార్ల కు ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.మా చిన్నకొండూర్ గ్రామ ప్రజలు ఎల్లపుడు మీకు రుణపడి ఉంటాము అని గ్రామస్తులు తెలియజేశారు..ఇట్టి విషయాన్ని చిన్న కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని వారితో పాటు సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు..

అను నిత్యం ప్రజల మధ్యలో
ఉంటూ అన్ని విదాలు గా ఆదుకొనే
మహానాయకుడు మనసున్న మహారాజ్
వేములవాడ ల ఆ రాజన్న ఉంటే
ఇప్పుడు ఇక్కడ ఈ రాజన్న
జయ్ జై కాంగ్రెస్ జయ్ జై రాజన్న



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా

### కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు. 'నేను వెన్ను గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నా. ప్రస్తుతం నేను బాగానే ఉన్నా. చిన్నగా నెట్స్‌లో బౌలింగ్ కూడా చేయగలుగుతున్నా. ఐపీఎల్ త్వరలోనే ప్రారంభం కానుంది. కానీ నేను ఆరంభ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నా.టోర్నీ మధ్యలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అంతా అనుకున్నట్లు జరిగితే నేను టోర్నీ రెండో భాగం, ఫైనల్స్‌లో మైదానంలోకి దిగుతాను' అని కమిన్స్ తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా తొలి మ్యాచ్ చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం(మార్చి 28న) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే.







## నా కడుపులో బిడ్డకు తండ్రి


# విరాట్ కోహ్లినే..

సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలా మంది రీల్స్ పిచ్చితో పిచ్చి పిచ్చి వేషాలు చాలానే వేస్తున్నారు. లైకులు పిచ్చితో కొంతమంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటుంటే మరికొంతమంది చిత్రవిచిత్రమైన పనులు చేస్తుంటారు. అవి చూస్తే కొన్నిసార్లు నవ్వు వస్తుంది కానీ చాలా సార్లు చిరాకు కూడా వస్తుంది. అలాంటి వీడియోనే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ చాలా మంది రకరకాలుగా పాపులర్ అవుతుంటారు. కొందరు గ్లామర్ తో మరికొంతమంది కామెడీతో, ఇంకొంతమంది తమ యాక్టింగ్ స్కిల్స్ తో క్రేజ్ తెచ్చుకుంటుంటారు, వీరందరి కంటే ఎక్కువ మంది క్రింజ్ తో పాపులర్ అవుతుంటారు. ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్న ఓ వీడియో. ఓ అమ్మాయి తన కడుపులో బిడ్డకు తండ్రి విరాట్ కోహ్లి అంటూ వీడియోలు చేసి షాక్ ఇచ్చింది. అంతే కాదు విరాట్ తనకు లవ్ బైట్ ఇచ్చాడని వీడియోలు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది ఆమె.. ఆమె పేరు పెద్దగా ఎవ్వరికీ తెలియదు కానీ.. సోషల్ మీడియాలో గతంలో స్వేయ్ గర్ల్ పేరుతో వీడియోలు చేసేది. క్రికెటర్ విరాట్ కోహ్లికి వీరాభిమాని అయిన ఆమె ఎక్కువగా ఆర్సీబీకి సపోర్ట్ చేస్తూ వీడియోలు చేసేది. ప్రతి ఐపీఎల్ సీజన్ కు రకరకాల వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యింది. కొంతమంది ఆర్సీబీ ఫ్యాన్స్ కూడా ఈ అమ్మడికి తెగ సపోర్ట్ చేస్తుంటారు. ఇంతవరకూ బాగానేఉంది .. కానీ రీసెంట్ గా ఆమె తన కడుపులో పెరుగుతున్న బిడ్డకు తండ్రి విరాట్ కోహ్లి అని చెప్పి షాక్ ఇచ్చింది. అంతే కాదు విరాట్ తనకు లవ్ బైట్ ఇచ్చాడు అని కూడా చెప్పుకుంటూ వీడియో చేసింది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక






# సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్.

## చిరుతో మరోమారు

# బాబీ సినిమా

మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434